నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 123 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 1-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

మౌనముద్రదాల్చ మౌనికాడెవ్వడు
వాగువాడు గూడ వాగ్మి కాడు
మనిషి నడత తోడ మహిలోన వెలుగును
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# స్పీకర్ కు డెడ్ లైన్!





## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ,

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.

-మిగతా 2 లో





### ఆ రెండు దేశాలవి
## డెడ్ ఎకానమిలు

- భారత్, రష్యాలపై నోరు పారేసుకున్న ట్రంప్

వాషింగ్టన్

భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలు మృత ఆర్థిక వ్యవస్థలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన సొంత సామాజిక మాధ్యమ సంస్థ అయిన 'ట్రూత్' వేదికగా ఈ మేరకు ఒక ప్రకటన పోస్టు చేశారు. 'రష్యాతో భారత్ ఏం చేసినా మాకు అనవసరం. ఆ రెండు దేశాలు కలిసి వాటి మృత ఆర్థిక వ్యవస్థలను ముందుకు తీసుకెళ్ళగలవు. అంతే' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్‌తో మా వ్యాణిజ్యం చాలా తక్కువ. అయినా వారి టారిఫ్‌లు చాలా ఎక్కువ. ప్రపంచంలోనే అత్యధికం' అని ట్రంప్ తెలిపారు. తన మాటలను పట్టించుకోవాలంటూ

-మిగతా 2 లో

### ప్రజలకు చేరువయ్యేందుకే
# పాదయాత్ర

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పోరాడుతాం

- 6న ఢిల్లీలో ధర్నా
- మీ నమ్మకాన్ని కాపాడుకుంటాం.. అన్నీ హామీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్
- వికారాబాద్ జిల్లా పరిగిలో జనహిత పాదయాత్ర ప్రారంభం
- పాల్గొన్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, సురేఖ



పరిగి,

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఈ నెల 6వ తేదీన ఢిల్లీలో ధర్నా చేపడుతామని, ఈ పోరాటంలో ప్రజలందరూ తమ వెంట ఉండాలని, ఎప్పుడైతే పోరాటం ప్రజా ఆందోళనగా మారుతుందో అప్పుడు విజయం సాధిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకే తాము పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. 'జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్' కార్యక్రమంలో 'జనహిత' పాదయాత్రను వికారాబాద్ జిల్లా పరిగి మండలం

-మిగతా 2 లో



## సర్కారుకు కాళేశ్వరం నివేదిక

- రెండు సీల్డ్ కవర్లల్లో ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జాకు చైర్మెన్ ఘోష్ అందజేత
- లాకర్‌లో భద్రపరిచిన అధికారులు
- సంచలన విషయాలు వెలుగులోకి ?

, హైదరాబాద్

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. ఈమేరకు చైర్మెన్ పీసీ ఘోష్ గురువారం 650 పేజీలతో కూడిన తుది నివేదికను రెండు సీల్డ్ కవర్లల్లో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో అందజేశారు. రాహుల్‌బొజ్జా వెంటనే ప్రభుత్వ

-మిగతా 2 లో



## బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం తీర్పు
- కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ

మర్కుక్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో పార్టీ ముఖ్యనేతలు హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి తో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన ప్రధానంగా చర్చించినట్టు తెలు స్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో తుది తీర్పు వెలువడిన నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత

-మిగతా 2 లో



## భారత ఆర్థిక వ్యవస్థ స్వరనాశనం

- కేంద్రంపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ

భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు.

-మిగతా 2 లో

## చిక్కిన చిరుత

- 20 రోజుల పాటు గండిపేట పరిసరాల్లో సంచారం
- భయభ్రాంతులకు గురైన ఆ ప్రాంత ప్రజలు
- పట్టుకొని జూపార్కు తరలించిన అధికారులు

హైదరాబాద్,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఇరవై రోజుల పాటు గండిపేట, గోల్కొండ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ అక్కడి ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్న చిరుత చివరకు ఇవాళ అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కింది. గండిపేట పరిసరాల్లో చిరుత సంచరిస్తుండడాన్ని

-మిగతా 2 లో





### స్పీకర్ అనర్హత
## వేటు వేయాలి

- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే
- రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- స్పీకర్ అనర్హత వేటు వేయాలి

హైదరాబాద్

సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోర్టులను తప్పుదోవ పట్టించాలన్న కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొని అంతిమంగా సత్యమే గెలిచిందన్నారు. గౌరవప్రద స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ లాంటిదని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ తన నిజాయితీ, నిబద్ధతను నిరూపించుకోవాలని సూచించారు.

-మిగతా 2 లో



## అజ్జూ భాయ్ కే జూబ్లీహిల్స్ టికెట్...?

- మైనారిటీ వర్గం వైపే కాంగ్రెస్ మొగ్గు!
- గత ఎన్నికల్లో పోటీ చేయడాన్నీ పరిగణనలోకి తీసుకుంటున్న అధిష్టానం
- ఉప ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాలకు పార్టీ పదును

హైదరాబాద్,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీచేసే అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్న దానిపై సస్పెన్స్ క్రమంగా వీడుతోంది. ఈ సీటు కోసం మైనార్టీ, కమ్మ, బీసీ సామాజిక వర్గాల నేతలు పోటీ పడుతున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన

-మిగతా 2 లో

# బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

(మొదటి తరువాయి)



సంతరించుకుంది. అంతేకాక, గురువారం నాటితో పి.జస్టిస్ చంద్రఘోష్ కాళేశ్వరం కమిషన్ గడువు ముగిసి.. ప్రభుత్వానికి రిపోర్టు అందించ డంతో వారి సమావేశంలో దీనిపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం. మేడిగడ్డతో పాటు ఇతర ప్రాజెక్టుల్లో లోపాలకు తామే కారణమని కాళేశ్వరం కమిషన్ నివేదిక ఇస్తే.. ప్రభు త్వంపై ఎలా కౌంటర్ అటాక్ చేయాలనే దానిపై సమాలో చనలు చేసినట్టు తెలు స్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పార్టీ సన్నద్ధత, అభ్యర్థి ఎంపికపై హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, కేటీఆర్ తమ అభిప్రాయాలను కేసీఆర్‌తో పంచుకున్నట్టు తెలుస్తోంది. చివరగా స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణులను యాక్టివ్ చేయడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కూడా చర్చించినట్టు సమాచారం.

# భారత ఆర్థిక వ్యవస్థ స్వరనాశనం

(మొదటి తరువాయి)

అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అజ్జూ భాయ్ కే జూబ్లీహిల్స్ టికెట్...?

(మొదటి తరువాయి)

మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ వైపే ఈసారి కూడా పార్టీ అధిష్టానం మొగ్గ చూపుతున్నట్టు తెలుస్తోంది. కమ్మ సామాజిక వర్గం నుంచి అభ్యరథని ఎంపిక చేసే అంశం కూడా పరిశీలనలో ఉందని, టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ను బరిలో దించే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకోవైపు బీసీ కోటాలో నవీన్ యాదవ్ పేరు కూడా విన్పిస్తున్నా.. మైనార్టీ వర్గం వైపే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపుతుందనే అభిప్రాయం పార్టీవర్గాల్లో వ్యక్తమవుతోంది.

**- ప్రతి మంత్రి పరిధిలో కొందరు చైర్మన్లు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఈ ఏడాది అక్టోబర్ ఉప ఎన్నిక జరగవచ్చనే అంచనాలో ఉన్న అధికార కాంగ్రెస్ ఇప్పటినుంచే గెలుపు వ్యూహాలకు పదును పెడుతోంది. ఇప్పటికే సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్లకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. తాజాగా 25 మంది కార్పొరేషన్ చైర్మన్లను కూడా రంగంలోకి దింపింది. ప్రతి మంత్రి పరిధిలో కొందరు చైర్మన్లు బూత్ స్థాయిలో పనిచేసేలా కార్యాచరణ రూపొందించింది. కార్పొరేషన్ చైర్మన్లు కేస వేణు, పటేల్ రమేశ్రెడ్డి, మల్రెడ్డి రాంరెడ్డి, మువ్వా విజయబాబు, మానాల మోహన్రెడ్డి, బంద్రు శోభారాణి, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గుత్తా అమిత్రెడ్డి, ఇనగాల వెంకట్రామిరెడ్డి, శివసేనారెడ్డి, బెల్లయ్య నాయక్, తాహెర్ బిన్ అహ్మద్, లక్ష్మణ్ యాదవ్, రాయల నాగేశ్వరరావు, ఒబేదుల్లా కొత్వాల్, ఈరవత్రి అనిల్, జంగా రాఘవరెడ్డి, రియాజ్, ఎన్. ప్రీతంలను ముగ్గురు మంత్రుల పరిధిలో పనిచేయాల్సిందిగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆదేశించారు. సోషల్ మీడియాకు మన్నె సతీశ్, సాంస్కృతిక బృందాలకు పుంజాల అలేఖ్య, వెన్నెల, వికలాంగ ఓటర్ల ప్రచారానికి ముత్తినేని వీరయ్య వర్మలు సారథ్యం వహించేలా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కార్పొరేషన్ చైర్మన్లతో.. మంత్రి పొన్నంతో కలిసి మరో మంత్రి తుమ్మల నాగేశ్వరావు తన నివాసంలో భేటీ అయ్యారు. పోలింగ్ బూత్ స్థాయిలో అమలు చేయాల్సిన కార్యాచరణపై వారితో చర్చించారు.

# చిక్కిన చిరుత

(మొదటి తరువాయి)



గమనించిన స్థాని కులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు దానిని పట్టు కునేందుకు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. చిరుత కదలికలను గుర్తించేందు కు అటవీశాఖ అధికారులు 14 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటి ద్వారా అది ఎటువైపు సంచరిస్తుందో పసిగట్టి ఆయా ప్రాంతాల్లో రెండో బోనులు ఏర్పాటు చేశారు. అందులో మేక పిల్లలను ఎరగా వేశారు. చివరకు నిన్న రాత్రి మంచిరేవుల ఫారెస్ట్ టెక్ పార్క్లో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. అధికారులు చిరుతను జూపార్క్ కు తరలించారు.

# స్పీకర్ కు డెడ్ లైన్!

(మొదటి తరువాయి)

కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

# సర్కారుకు కాళేశ్వరం నివేదిక

(మొదటి తరువాయి)

ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావుకు ఇచ్చారు. ఈ నివేదికను సీఎస్ కార్యాలయంలోని లాకర్‌లో భద్రపరిచినట్టు తెలిసింది. ఇదిలావుండగా గత బీఆర్ఎస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగతా బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు తలెత్తడంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్టు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయవిచారణ చేయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి అయిన పీసీ ఘోష్‌ను నియమించారు. ఆయన 2019 నుంచి 2022 వరకు భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా పనిచేసిన విషయం విదితమే. గత 2024, మార్చి 14న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య న్యాయ విచారణ కమిషన్ దాదాపు 15 నెలలపాటు 115 మందిని విచారించింది. ఈ బ్యారేజీలకు సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్, విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. ఇందులో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కూడా కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ చేసింది. అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. అఫిడవిట్లు, వాంగ్మూలాలను విశ్లేషించి తుది నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి కమిషన్ సమర్పించింది. కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే విషయమై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ నివేదిక నేపథ్యంలో రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్ర

(మొదటి తరువాయి)

రాఘవపూర్‌లో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ పాదయాత్రలో టీపీసీసీ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. రాఘవపూర్ నుంచి పరిగి వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో ప్రేమతో, కష్టపడి పాదయాత్రకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్ర అనే ఆచారం చాలా పురాతనమైనదని, దేశంలోని మసీదులు, దేవాలయాలు వంటి పవిత్ర స్థలాలకు వెళ్ళినప్పుడు నడుచుకుంటూ వెళ్తామని అన్నారు. 3,500 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ తమకు కొత్త దారి చూపించారని తెలిపారు. ఆయన చూపించిన దారిలో తామూ నడుచుకుంటూ ప్రజల మధ్యకు వచ్చామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన తెలంగాణను మోడల్‌గా చెప్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలను అభివృద్ధి చేసే విధంగా ముందుకు కొనసాగుతామని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి గ్రామస్థాయిలో కూడా పార్టీ అధికారంలో ఉంటే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పాదయాత్ర అనేది కాంగ్రెస్ పార్టీలో నరానరాల జీర్ణించుకుపోయిన అంశమని అన్నారు. పాదయాత్ర ద్వారానే దేశాన్ని చూడగలిగామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఉద్యమాలు, ఎన్నో యాత్రలు చేశారని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు ఇచ్చినందుకు ప్రజలు పార్టీని నమ్మారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల కాలంలో ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. బీజేపీ మెడలు వంచి బీసీ రిజర్వేషన్స్ తెచ్చుకునే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. నిజాం ప్రభువు వదిలేసిన లక్షల కోట్ల భూములను కేసీఆర్ ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఈ యాత్ర నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## స్పీకర్ అనర్హత వేటు వేయాలి

(మొదటి తరువాయి)



పార్టీ మారితే అనర్హత వర్తించాలని పాంచ్ న్యారు సూత్రాన్ని వల్లె వేస్తున్న రాహుల్ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించాలన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రానికో నీతి సూత్రం కాంగ్రెస్ భవిష్యత్ రాజకీయాలకు సరికాదనీ, ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పుతో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని భావిస్తున్నామని చెప్పారు. ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

## ఆ రెండు దేశాలవి డెడ్ ఎకామీలు

(మొదటి తరువాయి)

రష్యా మాజీ అధ్యక్షులు దిమిత్రి మెద్వదెవ్‌ను కూడా ఆయన హెచ్చరించారు. మెద్వదెవ్ చాలా ప్రమాదకరమైన ప్రాంతంలోకి ప్రవేశిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. గత జులై 28న మెద్వెదెవ్ పెట్టిన పోస్టుకు వ్యంగ్యంగా ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. '50 రోజులా లేదా పది రోజులా అంటూ ..ట్రంప్, రష్యాతో ఆటలాడుతున్నారు. ఆయన రెండు విషయాలు గుర్తించుకోవాలి. ఒకటి రష్యా ఇజ్రాయిల్ కాదు..ఇరాన్ కూడా కాదు. .ప్రతి కొత్త అల్టిమేటమ్ కూడా ఒక బెదిరింపే, యుద్ధం దిశగా ఒక అడుగే, అదీ రష్యా, ఉక్రెయిన్ మధ్య కాదు, ఆయన సొంత దేశంతో, అలాంటి పనికి దిగొద్దు' అంటూ మెద్వెదెవ్ నాటి పోస్టులో ట్రంప్‌ను హెచ్చరించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దేశ ఆర్థిక వ్యవస్థ కునారిల్లిపోతున్న సంగతి ప్రపంచమంతటికీ తెలుసు కానీ..బిజెపి నేతలకు ముఖ్యంగా ప్రధాని మోడీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మాత్రం తెలియడం లేదని ప్రతిపక్షాల నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా కనువిప్పు కలిగి అదానీ, అంబానీలకు సహజ సంపదను, ప్రభుత్వ రంగాలను దోచిపెట్టే విధానాలకు స్వస్తి పలికి యువతకు ఉపాధి కల్పించడంపైనా, గ్రామీణ ప్రజలను ఆదుకోవడం పైనా దృష్టి సారించాలని హితవు పలికారు.

## తేదీ: 2025 ఆగష్టు 1, శుక్రవారం




మాసం - పక్షం

శ్రావణ మాసం (అమాంత)

శుక్లపక్షం

తిథి

సప్తమి తిథి - పగటిపూట 11:42 వరకు

అష్టమి తిథి - ఆ తరువాత ప్రారంభమై, రాత్రి పాటు కొనసాగుతుంది

నక్షత్రం

విశాఖ నక్షత్రం - సాయంత్రం 2:44 వరకు

అనురాధ నక్షత్రం - ఆ తరువాత ప్రారంభమవుతుంది

శుభ సమయాలు

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00- 12:52

అమృతకాలం: రా. 3:45 - 5:30

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:25 - 5:12

అశుభ సమయాలు

రాహుకాలం: ఉదయం 10:44- 12:20

యమగండం: మధ్యాహ్నం 3:33- 5:09

దుర్ముహూర్తం: ఉదయం 8:14- 9:05 డమధ్యాహ్నం 12:52- 1:44

వర్జ్యం: మధ్యాహ్నం 12:03 - 1:47

# 13 ఏళ్ల బాలికకు.. 40 ఏళ్ల వ్యక్తితో పెళ్లి

- అత్తారింటికి పంపేందుకు ఒత్తిడి
- టీచర్ ఫిర్యాదుతో వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు
- బాలికను సఖి సెంటర్ కు తరలింపు

హైదరాబాద్,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సమాజంలో బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు మాత్రం పట్టి పీడిస్తూనే ఉన్నాయి. ఆర్థిక పరిస్థితుల కారణంగా పిల్లలను పోషించే శక్తిలేక బాల్యంలోనే పెళ్లిళ్లు చేయడానికి సిద్ధపడుతున్నారు కొందరు తల్లిదండ్రులు. ఆస్తులను ఆశగా చూపి తమ కంటే 20 ఏళ్లు తక్కువ వయసున్న బాలికలను పెళ్లి చేసుకునేందుకు రెడీ అవుతున్నారు కొందరు వ్యక్తులు. ఇలాంటి ఘటనే రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. షాద్ నగర్ నందిగామలో బాల్య వివాహం చేసుకున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అభం శుభం



తెలియని 13 ఏళ్ల బాలికకు బాల్య వివాహం చేసిన తల్లితో సహా మరో ముగ్గురిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ మండల కేంద్రానికి చెందిన 13 ఏళ్ల బాలిక ఎనిమిదవ తరగతి చదువుతోంది. పేద కుటుంబం కావడంతో కూతురు పెళ్లి చేసేందుకు రెడీ అయ్యింది ఆ బాలిక తల్లి. ఈ క్రమంలో చేవెళ్ల మండలం, కందివాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్(40) తో మే 28న బాల్య వివాహం స్థానిక ఆలయంలో చేశారు. అప్పటినుంచి చిన్నారి తల్లి వద్దనే ఉంటుంది. ఇటీవల పాఠశాలకు వెళ్లిన బాలిక ఆషాడం ముగియడం తో అత్తగారి ఇంటికి వెళ్లేందుకు ఇష్టం లేకపోవడంతో విషయం స్కూల్ లో టీచర్ కి చెప్పింది. దీంతో ఉపాధ్యాయులు తహసిల్దార్ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్ ప్రసాద్ లకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగారు అధికారులు.. బాలికకు వివాహం చేసిన తల్లి ప్రవంతితో సహా పెండ్లి కొడుకు శ్రీనివాస్ గౌడ్, పురోహితుడు ఆంజనేయులు, సంబంధం చూసిన వ్యక్తి పెంటయ్యపై కేసు నమోదు చేసి బాలికను ఐసీ డీఎస్ అధికారుల సహకారంతో సఖి సెంటర్ కు తరలించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ 115 మంది బాలకార్మికుల గుర్తింపు



యాదాద్రి,జులై 31 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు ఆదేశానుసారం భువనగిరి డిసిపి అక్షాంశ్ యాదవ్, ఎసిపి రాహుల్ రెడ్డి సారధ్యంలో భువనగిరి డివిజన్ లో బాలకార్మికుల గుర్తింపు ఆపరేషన్ జరిపారు. ఇందులో భాగంగా టీం నెల రోజుల వరకు టీం సభ్యులగు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.అండాలు , హెడ్ కానిస్టేబుల్ ధర్మపురి శ్రీనివాసచారి, కానిస్టేబుల్స్ ఎం సురేష్, ఎం హరీష్, ఆర్ భవాని,బి సాయికుమార్,స్కోప్ ఎన్జీవో ఎన్ యాదయ్య టీం సభ్యులతో భువనగిరి, బీబీనగర్, బొమ్మలరామారం మండలాల్లో ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో 115 మంది బాల కార్మికులను రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు సిడబ్ల్యుసి నందు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ పిల్లలతో పని చేయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భువనగిరి డివిజన్లో వ్యాపారస్తులకు పరిశ్రమ దారులకు అవగాహన సదస్సు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం వారి విద్య అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదంతో భువనగిరి డివిజన్ ముస్కాన్ టీం పనిచేసినట్టు తెలిపారు.

## సాగునీటి కోసం రైతుల ధర్నా



నల్లగొండ,జులై 31 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తిప్పర్తి మండల కేంద్రంలో డీ 40, డీ 39 కాల్వలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని తిప్పర్తి మండల కేంద్రంలో రైతులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. నాగార్జునసాగర్ 26 గేట్ల ద్వారా నీళ్లు వృథాగా నదిలోకి పోతున్నప్పటికీ అధికారులు, పాలకులు నల్లగొండ జిల్లాకు నీరందించకుండా పంటలను ఎండపెట్ట దం సరికాదన్నారు. ఉదయ సముద్రాన్ని పూర్తి స్థాయిలో నింపి దాని ఆయకట్టు పరిధిలోని అన్ని చెరువులు నింపడంతో పాటు రైతులకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.

## జనహిత యాత్రకు మద్దతుగా నేతల కలయిక



హైదరాబాద్,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జనహిత యాత్ర విజయవంతం కావాలంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి జ్ఞాపికను మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, భరత్ గౌడ్, దస్తగిర్ ఖాన్ పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీ



కుత్బుల్లాపూర్,జులై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కుత్బుల్లాపూర్ లోని బీజేపీ కార్పొరేటర్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు జిహెచ్ఎంసి అందించిన పీపీఈ కిట్లను 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



శంభీపూర్, జులై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై విన్నవించిన వారిని ఆయన సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని తెలిపారు. అలాగే, పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యాలు, బోనాల ఉత్సవాలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా మేరావత్ లక్ష్మణ్ నాయక్

నాగర్ కర్నూల్, జులై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)



ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టీయూసీ) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా మేరావత్ లక్ష్మణ్ నాయక్ నియమితులయ్యారు. ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు, మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, ఏఐసీసీ సభ్యులు, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డా. జి. సంజీవ రెడ్డి చేతులమీదుగా ఆయన నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, "కార్మికుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం పూర్తి నిబద్ధతతో పనిచేస్తాను" అని తెలిపారు. తన నియామకానికి మద్దతుగా నిలిచిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. సంజీవ రెడ్డి, సత్యజిత్ రెడ్డి, ఆర్.డి. చంద్రశేఖర్, ఎరగాని నాగన్న గౌడ్, బి. భాస్కర్ రెడ్డి, బి. విజయ్ కుమార్, ఆదిల్ షరీఫ్, జగన్మోహన్ రెడ్డి, సాయి, శ్రీను, ఎంగళి ప్రసాద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలి



కొండమల్లేపల్లి, జులై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)

పెండ్లిపాకుల రిజర్వాయర్ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నీటిపారుదల శాఖ అధికారులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాట్ల సమయానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రిజర్వాయర్ ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### -ఆర్డీవో మహేశ్వర్



కరీంనగర్, జులై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందని ఆర్డీవో కె. మహేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఓటరు జాబితా రూపొందించడంలో ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యవంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రతినిధులు సహకరించాలని ఆయన సూచించారు. సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, టీడీపీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లంబాడీల అండగా సేవాలాల్ సంఘం



కొండమల్లేపల్లి, జులై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అన్యాయ ఆరోపణలు చేస్తూ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర చందు నాయక్ ముందస్తు అరెస్టుకు గురయ్యారు. తెల్లవారుజామున 4గంటలకు పోలీసులు అరెస్ట్ చేసి మల్లేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితికి సంఘం మద్దతు ప్రకటించింది. మంత్రి పదవుల్లో లంబాడీలకు చోటు లేదని చందు నాయక్ మండిపడ్డారు. "ఎన్ని అరెస్టులు చేసినా, కుట్రలు చేసినా భయపడేది లేదు" అని ధీటుగా స్పందించారు.

# శ్రీవాణి విద్యాలయానికి నూతన బస్సు అందజేసిన పూర్వ విద్యార్థి

## పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి కంట్రోల్ ఎస్ డేటా సెంటర్, ఎం.డి



**యాదాద్రి,జులై 31 ( నీలగిరి ఎక్‌ప్రెస్)**
భువనగిరి పట్టణంలోని స్థానిక విద్యానగర్ పరిధిలోని శ్రీవాణి విద్యాలయం ప్రైవేటు పాఠశాలలో శ్రీ పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ వీరు గతంలో శ్రీవాణి విద్యాలయంలో విద్యభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థాయికి వెళ్ళి కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ సంస్థను ఏర్పాటు చేసుకొని లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని మరియు తన జీవితానికి మైలురాయి పాఠశాల విద్య అని భావించి , ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా కొత్త బస్సు సౌకర్యం కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో 24 లక్షల రూపాయల విలువగల నూతన బస్సుని శ్రీవాణి విద్యాలయానికి వారి తండ్రి పిన్నపురెడ్డి మోహన్ రెడ్డిచేతుల మీదుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు పులిమామిడి బాలకృష్ణారెడ్డికి అందజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కొరకై వివేరా హెూటల్స్ మరియు రిసార్ట్స్ రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సద్ది వెంకట్ రెడ్డి ఒక లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ ఎస్ మరొక డైరెక్టర్ ఆర్.ఎస్. ప్రసాద్ పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ గురించి మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, భవిష్యత్తులో కూడా ఈ పాఠశాల అభివృద్ధికై తమ వంతు సహకారం తప్పకుండా చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యని అందిస్తూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తమ సహకారం పాఠశాల అభివృద్ధికై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మా పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల సౌకర్యార్థం నూతన బస్సుని అందజేసిన పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన సద్ది వెంకటరెడ్డి కి శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దాతలకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, ప్రిన్సిపాల్ పులుగం. నరసింహారెడ్డి , ఆర్ ఎస్. ప్రసాదరావు డైరెక్టర్ కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ , పాఠశాల కన్వీనర్ మరియు కోశాధికారి బొక్క మాధవ రెడ్డి , మరియు పాఠశాల కరస్పాండెంట్ మంచికంటి వెంకటేశం శ్రీవాణి విద్యా సమితి డైరెక్టర్లు కన్నయ్య , సోమిరెడ్డి , మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# లంబాడా వర్గాన్ని విస్మరించిన కాంగ్రెస్‌పై ఉద్యమం



**మాడుగుల, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం యావత్ తెలంగాణ గిరిజనులకు అవమానమని బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్ కుమార్ నాయక్ మండిపడ్డారు. గురువారం ఉదయం గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరిన సమయంలో మాడుగుల పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు.అరెస్ట్ అనంతరం విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, "ఎన్ని అరెస్టులు చేసినా మా ఉద్యమం ఆగదు. గ్రామస్థాయిలో లంబాడ ప్రజలను చైతన్యపరిచి, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓటు లేకుండా చేస్తాం" అని హెచ్చరించారు. అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యచరణను ప్రకటించి కాంగ్రెస్‌ను బహిష్కరించనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు అందజేసిన మాజీ సర్పంచ్



**ఆమనగల్లు, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు టై, బెల్టులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాడుగుల పెంటమ్మ నిర్వహించగా, ఆమె పాఠశాలపై చూపిన అభిమానం అందరి మనసులను తాకింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పెంటమ్మని శాలువాతో సన్మానించి, ఆమె సేవాభావానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలకు అవసరం కలిగిన ప్రతి సందర్భంలో గ్రామస్థులు ముందుకొచ్చి సహాయం చేయడం సంతోషకరమని తెలిపారు. పెంటమ్మ సేవా దృక్పథం పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, మాడుగుల శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాపర్తి వీరయ్య జ్ఞాపకార్థం

## -ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ంవెన్యూ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ కాపర్తి వీరయ్య జ్ఞాపకార్థంగా భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ పంపాటి తుక్కారావు, భరోసా సంస్థ అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, సభ్యులు మల్యాల వేణుగోపాల్, గంప శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. "అన్నదానం మహాదానం" అంటూ సేవా భావాన్ని కొనియాడారు.

# మంథని బార్‌లో ఏపీపీ పరీక్షకు గైడెన్స్ పోస్టర్ ఆవిష్కరణ



**మంథని, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి) పరీక్షకు హాజరయ్యే యువ న్యాయవాదుల కోసం ఉచిత ఆన్‌లైన్ గైడెన్స్ పోస్టర్, బ్రోచర్‌ను మంథని బార్ అసోషియేషన్‌లో జూలై 31న ఆవిష్కరించారు. టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ శ్రీమతి యం. వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోచింగ్‌ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు కె.వి.ఏల్.ఏన్ హరిబాబు, సింగరేణి సంస్థ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సి. రమణ్ కుమార్ రెడ్డి, లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ బండ మాధురి, న్యాయవాదులు డి. విజయ్ కుమార్, ఆర్ల నాగరాజు, శశిభూషణ్ కాచె, షభానా, వ్యాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుందారం తండా దేవాలయానికి రూ.2.50 లక్షల విరాళం అందచేసిన రాఘువేందర్ రెడ్డి



**వెల్దండ, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలం కుందారం తండాలో గురువారం జరిగిన శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, టాస్క్- సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధికి నిబద్ధంగా ఉన్న ఆయన గతంలో ప్రకటించిన రూ.2.50 లక్షల విరాళం మొత్తం అందజేశారు. మొదటి విడతగా ఒక లక్ష రూపాయలు, ప్రతిష్ఠా మహెూత్సవం సందర్భంగా రెండో విడతగా మరో లక్ష యాభై వేల రూపాయల చెక్‌ను దేవాలయ కమిటీకి అందించారు.ఆధ్యాత్మికతకు ఆలయాల అభివృద్ధి అత్యవసరమని ఆయన వ్యాఖ్యానించారు. కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్లు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఆమోదించకుంటే న్యాయపోరాటం చేయరెందుకు..?

## - కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం పంపించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించకుంటే న్యాయ పోరాటం ఎందుకు చేయడం లేదు? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 4 ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు.. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆమె మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదనీ, పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు అనుమతివ్వాలని జాగతి నాయకులు సెంట్రల్ జోన్ డీసీపీకి దరఖాస్తు లేఖను అందజేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చేస్తున్న ఈ నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బ్రహ్మంగారి గాన సుధా పాట సన్మాన సభ కళాకారులకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఘన సత్కారం



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ అంబేద్కర్ యువజన సంగం ఆధ్వర్యంలో కమాన్ వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో బ్రహ్మంగారి గాన సుధా పాట నిర్మాత కాయితోజు పవన్ కుమార్, రచయిత రంగు గోవర్ధన్ లను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దల లక్ష్మయ్య మాట్లాడుతూ ః "ఈ పాటలో దళిత సన్యాసి కక్కయ్య స్వామి జీవిత చరిత్రను మహిమాన్వితంగా చిత్రీకరించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు ఆయనకు బ్రహ్మజ్ఞానం బోధించిన తీరును అద్భుతంగా వివరించారు. ఇది తెలుగు చలనచిత్ర సాహిత్యంలో విలక్షణమైన ఘట్టం."ఈ సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్, సంఘ నాయకులు, మహిళా ప్రతినిధులు, విభాగాధిపతులు పాల్గొని కళాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విలువైన నిర్మాణాలు అందించాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగ విరమణ రోజునే పీపీవో పత్రాలు అందజేత



**వనపర్తి,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉద్యోగ విరమణ చేసే రోజునే ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ పేపర్లు (పీపీవో) అందజేయనున్నట్లు ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కమిషనర్ తేజ్ ప్రతాప్ సింగ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో ఉద్యోగ విరమణ అనేది ఒక కీలకమైన దశ అని, విరమణ సమయానికి ఉద్యోగులకు అవసరమైన పత్రాలు అన్ని స్వయంగా అందిస్తున్నామని ఆయన అన్నారు.
గురువారం హైదరాబాదులోని రంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయంలో 'ప్రయాస్' పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్ జిల్లాలకు చెందిన ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఉద్యోగులకు పీపీవో పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మరోప్రాంతీయ కమిషనర్ వాసవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం రిజర్వాయర్‌లో బోట్ నడిపిన మంత్రి జూపల్లి



**నాగర్‌కర్నూల్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం బోట్ నడిపారు. బ్రహ్మగిరి (ఈగలపెంట) వద్ద మినీ లాంచీని పరిశీలించిన ఆయన, బ్రహ్మగిరి నుంచి అక్కలమహాదేవి వరకు పర్యాటకులకు బోట్ సౌకర్యం వెంటనే అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అదనంగా మరో బోటు, స్పేర్ డ్రైవర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

- **లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

# మత్తులో మునిగిన యువత





## వ్యవస్థ ఎందుకు మౌనంగా ఉంది?

తెలంగాణలో మత్తు మాయకు యువత బలవుతోంది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా గంజాయి మోత మోతలాడుతోంది. విద్య, వృత్తి, భవిష్యత్తు అన్నీ తుంచేస్తూ యువ హృదయాలను మత్తు మూగబోస్తోంది. రైల్వే గేట్లు, మద్యం దుకాణాలు, పల్లె వీధులు ఏదీ మినహాయింపుగా లేదు. చిన్న వయసులోనే పిల్లలు గంజాయి గూటికి చిక్కిపోతుండటమే కాక, తల్లిదండ్రుల కన్నీళ్లు తుడిచే స్థితి లేకుండా పోతోంది.ఒక్క ప్రశ్న చట్టాలున్నాయా? అయితే అమలు ఎందుకు కనిపించట్లేదు? పోలీస్ విభాగం నిత్యం నిఘా పెడుతున్నదన్న మాటలు వినిపిస్తున్నా, గంజాయి ముఠాల దందా మాత్రం గాలిలో దూసుకెళ్తోంది. ఇది అధికారుల గమనంలోకి రాకపోవడం ఎలా? లేక గమనించినా గమనించనట్టు వదిలేస్తున్నారా?

**నిఘా ఉందా? గమ్యం తెలుసా?**

పోలీసుల కంటికి గంజాయి ముఠాలు కనిపించకపోతే అది విఫలమైన నిఘాకు నిదర్శనం. గంజాయి ఎక్కడ నాటుతున్నారు? ఎవరికి అమ్ముతున్నారు? ఎవరు రవాణా చేస్తున్నారు? ఇవన్నీ తెలీకుండా పోలీస్ వ్యవస్థ నడుస్తోందంటే అది అత్యంత శోచనీయమైన విషయం. వాస్తవంగా అయితే ౹ నిఘా కన్నా పెద్దగా ఉన్నదేదైనా ఉంటే అదే ఈ ముఠాల పన్నాగం.

**చట్టాలు గళంగా ఉండకూడదు**

మాదకద్రవ్యాల నిషేధ చట్టాలు కేవలం పుస్తకాల్లో ఉండడానికి కాదు ప్రాక్టికల్ గా అమలవ్వాలంటే కఠిన చర్యలు తప్పవు. “కఠినంగా వ్యవహరిస్తాం” అనే మాటలు వందసార్లు వినిపించాయి. కానీ మాదకద్రవ్యాల విక్రయం మాత్రం ఆగలేదు. అంటే మాటలకీ చేతలకీ ముడిపడినదేదీ లేదు అన్నమాట.

**నిర్లక్ష్యం విలయం**

గంజాయి దందా వ్యాప్తి పాలనాపరమైన నిర్లక్ష్యానికి నిదర్శనం. ఓ యువకుడు మత్తులో పడి భవిష్యత్తును కోల్పోతే అది కేవలం ఒక కుటుంబాన్ని కాదు ౹సమాజాన్నే చీకట్లోకి నెడుతుంది. కొన్ని జిల్లాల్లో కాపురం చేసిన తల్లిదండ్రులు తాము తంచాలని అనుకున్న కొడుకుల చేతే బంధించబడి రావడాన్ని చూసి గుండెలు పగిలిపోతున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది.

**ఇకనైనా మేల్కొనాలి**

ఈ నేపథ్యంలో ప్రజలు ఆలోచించాలి. మౌనంగా ఉండటం ఇక చెల్లదు. విద్యార్థి సంఘాలు, పౌర సమాజం, యువజన సంస్థలు కలసి ప్రభుత్వంపై, పోలీసులపై ఒత్తిడి తేవాలి. గంజాయి ముఠాలపై ప్రత్యేక దాడులు నిర్వహించేలా, ప్రతి మూలన గంజాయి విక్రయాన్ని అరికట్టేలా చర్యలు తీసుకునేలా చూడాలి. గ్రామస్థాయిలోనైనా నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలి.

**ఇది భవిష్యత్ యుద్ధం**

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంటుంది. వారి చేతుల్లో గంజాయి కందులు ఉండకూడదు. చేతికట్టులు ఉండకూడదు. వారికి కలలు ఉండాలి కళలు పండించాల్సిన భవిష్యత్తు ఉండాలి. అదే మనం కోరుకోవాల్సింది. అదే మన బాధ్యత. అందుకే మత్తు వ్యసనంపై నిర్దాక్షిణ్య పోరాటం అవసరం. మాటలు కాదు చర్యలే మిగిలిపోవాలి.

వ్యాసకర్త
గంగవరం రామకృష్ణారెడ్డి



# హాస్టల్ పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్షణ -డాక్టర్ సృజన



**నాగర్‌కర్నూలు, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూలు జిల్లా పెద్దముద్దునూరులోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్యాధికారిణి డా. సృజన మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత అవసరమని, హాస్టల్ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తూ విద్యార్థులకు ఆరోగ్యంపై శ్రద్ధ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, డా. సాయిశ్రీ, ఎఎన్ఎం కవిత, ఆశావర్కర్లు మానస, కమరున్నీస పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ఆలయానికి కొత్త పాలకవర్గం



**ఓదెల, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కొత్త పాలకవర్గాన్ని నియమించింది. చైర్మన్‌గా చీకట్ల మొండయ్య నేతృత్వంలోని సభ్యులను శివపల్లి గ్రామంలో ఘనంగా సత్కరించిన అనంతరం శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పాలకవర్గ సేవా ధృక్పథాన్ని ప్రశంసించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ధ్యేయంగా పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే, మల్లన్న ఆలయం రాష్ట్రవ్యాప్తంగా విశిష్ట స్థానం సంపాదించిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఓదెల, సుల్తానాబాద్ మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం సభ్యులు పాల్గొని నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

# మీర్పేట్ సీఐని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**మీర్పేట్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. శంకర్ కుమార్ నాయక్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇందిరమ్మ, కమిటీ ఇన్‌చార్జ్ మరియు కోఆర్డినేటర్ ధరావస్వామి నాయక్, కో-ఆప్షన్ నెంబర్ సభ్యుడు జటావత్ రవి నాయక్, బాలాపూర్ మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, అందోజి రవీంద్ర చారి, మిరియాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన బంగారు మైసమ్మ దేవాలయ కమిటీ



**దుండిగల్,జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని బౌరంపేట్ బంగారు మైసమ్మ దేవాలయం నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ను చింతల్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి అభిప్రాయాలు వెల్లడించి, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు .కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీసెర్ప్ ఏపీఎం బదిలీ

## - సుధాకర్‌కు ఘన సన్మానం



**ఎలిగేడు, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఎలిగేడు మండల కేంద్రంలో ఏపీఎంగా విధులు నిర్వహించిన సుధాకర్‌ను జూలపల్లి మండలానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో సుల్తానాబాద్ ఏపీఎంగా ఉన్న గీతా ఎలిగేడుకు బదిలీ అయినట్లు సమాచారం.గురువారం ఎలిగేడు అభ్యుదయ కార్యాలయంలో సీసీలు, కార్యాలయ సిబ్బంది, మండల సమైక్య పాలకవర్గం సభ్యులు ఆయనను శాలువాలు, పూలమాలతో సత్కరించి, మెమొంటో అందజేశారు. మండలానికి సుధాకర్ చేసిన ఐదు సంవత్సరాల సేవలను గుర్తు చేసుకుంటూ ప్రశంసలు కురిపించారు.కార్యక్రమంలో డిపిఎం రవికుమార్, సీసీలు గీస ఆనంద్, మల్లేశం, జ్యోతి, కంప్యూటర్ ఆపరేటర్ సురేందర్, వివో ఏలు, మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ సేవలు ప్రశంసనీయం



**వనపర్తి,జులై 31 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రధానోపాధ్యాయుడిగా పలుస శంకర్ గౌడ్ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెళ్ళ చిన్నా రెడ్డి అన్నారు. 36 సంవత్సరాలు విద్యాశాఖలో ఉంటూ గురువారం ఉద్యోగ విరమణ చేసిన యాపర్ల జడ్పీ హై స్కూల్ హెడ్ మాస్టర్ శంకర్ గౌడ్ ను వనపర్తిలో ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఆంగ్లం,గణిత శాస్త్రాలను బోధిస్తూ ప్రధానోపాధ్యాయుడిగా తన తోటి టీచర్లకు చక్కటి మార్గదర్శనం చేసిన ఘనత ఆయనదని అన్నారు.దాతల సహకారంతో పాటు తన సొంత డబ్బులతో విద్యార్థుల పాఠశాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేసిన ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ అని డా.చిన్నారెడ్డి కొనియాడారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు యాపర్ల ఉన్నత పాఠశాల నూతన భవనం కోసం నిధుల మంజూరికి కృషి చేశానని అప్పుడు అనివార్య కారణాల వల్ల సాధ్యపడలేదని ,ఉపాధ్యాయుల కోరిక మేరకు ఇప్పుడు తప్పక మంజూరు చేయిస్తానని తెలిపారు.ఈ నాటి కార్యక్రమంలో నాయకులు చీర్ల జనార్దన్ ఉపాధ్యాయులు శ్రీవర్ధన్ రెడ్డి స్వామి మైనొద్దీన్ రాములు, బైరోజు చంద్ర శేఖర్, వెంకటస్వామి,ఈశ్వర్ రెడ్డి,ఆంజనేయులు, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో యూరియా కోసం రైతుల ఆందోళన

-బీజేపీ నేతల నేతృత్వంలో ధర్నా
- అధికారుల వ్యవహారంపై రైతుల అసంతృప్తి



**తలకొండపల్లి, జూలై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ, రైతులకు ఇవ్వకుండా తాళం వేసి "యూరియా లేదు, రేపు రండి" అని చెప్పి సిబ్బంది తంబు మిషన్ తీసుకొని వెళ్లిపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విషయం తెలిసిన బీజేపీ మండల నాయకులు రైతులతో కలిసి ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అధికారులతో చర్చించగా, వెంటనే యూరియా అందుబాటులోకి వచ్చింది. రైతులు సంతృప్తి వ్యక్తం చేయడంతో ధర్నా ముగిసింది."ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలుగుతోంది. వీరిపై చర్యలు తీసుకోవాలి," అని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.ధర్నాలో బీజేపీ నేతలు శనమోని పాండు, నీలకంఠ పాండు, పద్మ అనిల్ ముదిరాజ్, వినయ్, శివ, రాజు, సురేష్ పాల్గొన్నారు. రైతులు రామస్వామి, మంజుల, షామాల, నర్సింహా, చందు నాయక్, జంగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్ బజార్‌లో సఖి కేంద్ర ప్రారంభం



**వరంగల్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 6వ డివిజన్‌లోని లష్కర్ బజార్‌లో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రాన్ని జూలై 31న శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్. నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. మహిళల మానసిక, శారీరక, న్యాయ సహాయాన్ని ఒకే చోట అందించే ఈ కేంద్రం, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, మహిళల హక్కులను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, సఖి కేంద్రం మహిళల రక్షణకు శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించిన అనంతరం సిబ్బందిని అభినందించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు.

## జనహిత పాదయాత్రకు తరలిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు




**కుత్బుల్లాపూర్,జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రకు పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.

## పాదయాత్రకు తరలిన కూకట్‌పల్లి నేత బండి రమేష్




కూకట్పల్లి,జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నేతృత్వంలో పరిగికి బయలుదేరిన కాంగ్రెస్ బృందంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ నేతృత్వం వహించారు.

# జోరందుకుంటున్న వరి నాట్లు





**నల్లబెల్లి,జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గత కొన్ని రోజులుగా వర్షాలు సమృద్ధిగా కోరుతున్నాంతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి మండలంలోని రుద్ర గూడెం పరిధి గుంటూరు మాటు మతడి దుంకుతుంది రంగయ్య చెరువు వెంకట పాలెం చెరువులోకి వరద నీరు చేరుకుంది అలాగే మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి మండలంలోని 29 జీపీల పరిధిలో పదివేల ఎకరాలలో వరి సాగుకు రైతుల సిద్ధమయ్యారు అలాగే 9500 ఎకరాల్లో పత్తి 3వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు ఇప్పటికే సాగుచేసిన పంటలకు వర్షం జీవం పోసింది వరి దుక్కులు సిద్ధం చేసుకున్న అన్నదాతలకు ఊరట పొందుతున్నారు చెరువులు కుంటలు వాగులు, వంకలు జలకల సంతరించుకున్నాయి వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలో వరి నాట్లు ఊపందుకున్నాయి వరి నారులు ఎండిపోతున్న తరుణంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండడంతో రైతులు ఉత్సాహంతో వరినాట్లను ప్రారంభించారు పల్లె ప్రాంతాలలో మహిళలు పాటలు పాడుకుంటూ వరి నాట్లు వేస్తుండడం ప్రత్యేక ఆకర్షణగా మారింది మండలంలోని అతిపెద్ద చెరువు అయిన రంగయ్య చెరువు జల కళతో కలకలలాడుతుంది చెరువులోకి 12 ఫీట్ల వరకు నీరు ఉన్నట్లు స్థానికులు తెలియజేశారు మండలంలో రెండో పెద్ద చేరువైన వెంకటపాలెం చెరువు మత్తడి పోస్తుంది మొత్తంగా వరుడు కరుణించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి పదవి డిమాండ్

– ఉద్యమాన్ని ఆపలేరు!



**వెల్దండ, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్‌తో వెల్దండ నుంచి గాంధీ భవన్ ముట్టడి కోసం బయలుదేరిన గిరిజన నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన గిరిజన విద్యార్థి సంఘం, "లంబాడిలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదు" అని రఘు నాయక్ తెలిపారు.

## జనహిత పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



**పరిగి,జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పరిగి నియోజకవర్గంలో ప్రారంభమైన జనహిత పాదయాత్రలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రారంభించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎంపీలు, టీపీసీసీ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు."జనహిత పాదయాత్ర కార్యకర్తల్లో మోనోధైర్యం నింపుతోంది. ప్రతి గ్రామం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీపీసీసీ ముందుంటోంది," అని శ్రీశైలం గౌడ్ అన్నారు.

## జనహిత పాదయాత్రలో పాల్గొన్న పాండురంగారెడ్డి

-మహేశ్వరం నియోజకవర్గంలో నుండి పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొనడం జరిగింది



**రంగారెడ్డి,జూలై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వికారాబాద్ జిల్లా పరగి నియోజకవర్గంలో ప్రారంభించిన జనహిత పాదయాత్ర లో మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి,మాజీ శాసనసభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సభావట్ గణేష్ నాయక్,కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి, వుండల బాబూరావు, ఎగ్గిడి కృష్ణ మహేందర్ తదితరాలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఎమ్మెల్సీ కవిత దీక్షకు మద్దతుగా పోస్టర్ ఆవిష్కరణ




**కల్వకుర్తి, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగస్టు 4 నుంచి హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో 72 గంటల నిరాహారదీక్ష చేపట్టనున్నారు.ఈ దీక్షకు మద్దతుగా కల్వకుర్తిలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, యునైటెడ్ పూలే ఫ్రంట్, బీసీ సంఘాలు, స్థానిక మేధావులు పెద్ద ఎత్తున సంఘీభావం వ్యక్తం చేశారు."బీసీలకు అన్ని రంగాల్లో సమన్యాయం కోసం ప్రాణత్యాగానికి సిద్ధంగా ఉన్నాను," అంటూ కవిత మాటలు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్ యాదవ్, విజయేందర్ సాగర్, దారమోని గణేష్, చిలుక మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఖోఖో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు



**చొప్పదండి, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జవహర్ నవోదయ విద్యాలయంలో 33వ రీజనల్ లెవెల్ ఖోఖో మీట్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో 489 మంది విద్యార్థులు పాల్గొనగా, ఓవరాల్ ఛాంపియన్‌గా బీదర్ నవోదయ టీం నిలిచింది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. "నవోదయ విద్యాలయాలు విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయి. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలి" అని ఆమె సూచించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన, ఎన్సీసీ పరేడ్ ఆకట్టుకోగా, కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి. మంగతాయారు, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపే దేశభక్తి జెన్ అవార్డుల ప్రధానం








**– హాజరుకానున్న స్పీకర్, మాజీ స్పీకర్, ఆర్.కృష్ణయ్య, వి.హెచ్ ... వివిధ రంగాల వారికి దేశభక్తి జెన్ అవార్డుల ప్రధానం...**

హైదరాబాద్,జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో దేశభక్తి జెన్ అవార్డులు రాష్ట్ర స్థాయి సదస్సు మరియు బాల కార్మికుల నిర్మూలన రాష్ట్ర స్థాయి సదస్సులు జరగనున్నవి.ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ స్పీకర్, శాసనమండలి సభ్యులు మధుసూదన చారి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ శాసనసభ్యులు రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ప్రముఖ సంఘ సేవకులు ఉప్పు సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం కానున్న ఈకార్యక్రమంలో బాల కార్మికుల విమోచన దినోత్సవ చర్చ గోష్టి తో పాటు వివిధ రంగాలలో సేవలందిస్తున్న దేశభక్తి జెన్ అవార్డులను ఇవ్వనున్నట్లు సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ప్రెసిడెంట్ మీనగా గోపి బోయ, సీఈవో పరమేశ్వరి తెలిపారు. ఇదిలా ఉండగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న దేశభక్తి జెన్ అవార్డులకు గాను మాజీ పోలీస్ ఉన్నతాధికారి రాంపల్లి జైహింద్, ప్రముఖ సంఘ సేవకులు కాసేట్టి కుమార్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ మిషన్ ఉపాధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, సంఘ సేవకులు టీ.నరసింహ, శ్రీమతి ఎస్.వైలెట్ లకు అవార్డులు అందజేయనున్నారు.

# పోలీసు అధికారులకు ఘన సన్మానం




కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను గురువారం ఘనంగా సన్మానించారు. వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించిన వీరికి పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ నేతృత్వంలో అర్పణ ఘనంగా నిర్వహించారు.పదవీ విరమణ పొందిన వారిలో ఎస్సై డి. రాజేందర్ (సీసీఎస్), ఏఎస్సై ఎం. వెంకటేశ్వర్లు (జమ్మికుంట), కె. దామోదర్ రావు (ఎల్.ఎం.డి), ఈ. గోపాల్ రెడ్డి, వై. చంద్రమౌళి (రూరల్), ఎం. మల్లయ్య (ఇల్లందకుంట), ఎం. మహేందర్ రెడ్డి (ఏఆర్ –సాయుధ దళ విభాగం) ఉన్నారు. వీరంతా 36 నుండి 42 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ"ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సాధారణ ప్రక్రియ అయినా, పోలీస్ ఉద్యోగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి విజయవంతంగా పూర్తి చేయడం గొప్ప ఘనత," అని అభిప్రాయపడ్డారు. అధికారుల సేవల వెనుక వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని గుర్తుచేశారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.ఆ తర్వాత పదవీ విరమణ పొందిన అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. వారికి భవిష్యత్తులో మెరుగైన ఆరోగ్యం, ఆనందభరిత జీవితం కలగాలని కాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం



కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాల్లో అనేక పాఠాలు అందిస్తూ 320జి లో విశేష గుర్తింపు పొందింది. క్లబ్ సమావేశంలో పాల్గొన్న ఉప గవర్నర్ మోర భద్రేశం, "యునైటెడ్ నేషన్స్ ప్రశంసలు పొందిన లైన్స్ క్లబ్ సేవా గుణాలకు ఆదర్శంగా నిలుస్తోంది" అన్నారు.కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారంతో పాటు జూలై నెలలో జరిగిన కార్యక్రమాల వివరాలు సమర్పించగా, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో పాటు క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓబులాపురంలో పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ



రాజన్న సిరిసిల్ల, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): తంగళ్ళపల్లి మండలం ఓబులాపురం గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా సైకిళ్ల పంపిణీ జరిగింది. సి.ఎస్.ఆర్. నిధులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న 24 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయగా, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉపేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ రాగుల రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి గజంకర్ చందు, మాజీ ఫ్యాక్టరీ చైర్మన్ ఆసాని రామలింగారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కాసుగంటి రాజు రావు, బీజేపీ సీనియర్ నాయకులు సందేవేని రాజు, సిరిసిల్ల వంశీ, నరేష్, సందీప్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ లక్ష్యం

**-సయ్యద్ అన్వర్**



కమాన్ పూర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే తన ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ స్పష్టం చేశారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "సీనియర్లు, జూనియర్లు, పాత, కొత్త అనే తేడా లేకుండా అందరిని కలుపుకుని కమాన్ పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తా" అని తెలిపారు.తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, జిల్లా అధ్యక్షుడు మక్కా సింగ్ రాజ్ ఠాగూర్, మంథని బ్లాక్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఏఎంసీ డైరెక్టర్ దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, గుమ్మడి వెంకన్న, రంగు సత్యనారాయణ గౌడ్, మల్యాల తిరుపతి, సయ్యద్ ఇక్బాల్, కమ్మగొని మల్లయ్య,, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్): చొప్పదండి మండలం రుక్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా అంగన్వాడీ టీచర్ వి. స్వరూప, సూపర్వైజర్ కే. శశికుమారి పై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆకస్మిక తనిఖీలో కేంద్ర గది తాళం వేసి ఉండడం, వాష్‌రూమ్ లు లభ్యం కాకపోవడం, పిల్లల హాజరు తక్కువగా ఉండటం వంటి అంశాలు కలెక్టర్ దృష్టికి వచ్చాయి. పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# ఏఎస్సై రామస్వామి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): గత సంవత్సరం నవంబర్‌లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన ఏఎస్సై టి. రామస్వామి కుటుంబానికి పోలీస్ కోపరేటివ్ అసోసియేషన్ ద్వారా మంజూరైన ?4.9 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గురువారం మృతుడి భార్య లలితకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్.ఐ. (సంక్షేమం) శ్రీధర్ రెడ్డి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడాల సురేందర్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ లో క్రీడా అభివృద్ధికి ప్రాధాన్యం



వరంగల్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ మహానగర అభివృద్ధికి కొత్త దిశలు తెరుచుకుంటున్నాయి. హనుమకొండలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం ఏర్పాటు అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే.ఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి పాల్గొన్న ఈ సమావేశంలో, జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో మొదటి దఫా తరగతుల ఏర్పాట్లను వేగవంతం చేయాలని నిర్ణయించారు. క్రీడా మౌలిక సదుపాయాల ద్వారా వరంగల్ మహానగరానికి మహర్దశ రానుందని నేతలు అభిప్రాయపడ్డారు.

# జనహిత పాదయాత్రలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేతలు...



**జూబ్లీహిల్స్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జనహిత పాదయాత్ర పరిగి లో గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ నటరాజన్ తదితరులు హాజరైన ఈ జనహిత కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు చురుకుగా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కు అతి త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ జనహిత యాత్రలో హైదరాబాద్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేత, హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి జనహిత పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిసి నేతలు, మంత్రులు, ప్రభుత్వ సలహాదారు, ముఖ్యమంత్రి సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి అందరితో కలివిడిగా తిరుగుతూ పాదయాత్రలో ఉపేందర్ రెడ్డి చురుకుగా పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రిని కలిసిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం ఉదయం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు.

# బాల సదన్, శిశుగృహాలు సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి




**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదివి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని ప్రోత్సహించారు. వంటగదులు, ఆహార నిల్వ గదులు, పిల్లల ఆరోగ్య పరిస్థితులపై పరిశీలన జరిపారు. క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అధికారుల గైర్హాజరుపై అసహనం వ్యక్తం చేశారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేసి, న్యాయ సేవ అవసరమైతే సంప్రదించాలని సూచించారు.

# పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా మహామ్మద్, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ మునీందర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సన్మాన మహోత్సవం జరిగింది. టీఎన్జీవో, టీజీ ఓ నేతలు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "వీరి 35 ఏళ్ల సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయి. పోలీస్ అధికారులు సమాజ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు" అన్నారు. కార్యక్రమంలో పోలీస్, ఇంటెలిజెన్స్ అధికారులు, ఉద్యోగులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ పమేలా




**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఎరువుల ధరల బోర్డు, రిజిస్టర్ నమోదు, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఆయిల్ ఫామ్ సాగు లాభాలు, రాయితీలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పంటల్లో కలుపు నివారణకు వినియోగించే పారాక్వాట్ మందు ప్రమాదకరమని, విక్రయ సమయంలో రైతుల వివరాలు, సంతకాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏఈఓ అనుమతి లేకుండా విక్రయించవద్దని డీలర్లకు సూచించారు. గత ఏడాది వినియోగ వివరాలను మండలాల వారీగా సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు వేదిక, రైతు నేస్తం ద్వారా పారాక్వాట్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. శానిటేషన్ పనులకు విక్రయించే మందుపై కమిషనర్ లేదా కార్యదర్శి సంతకం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ రాకేష్, డీఈవో భాగ్యలక్ష్మి, ఏడీఏలు, పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి

**- సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల ఆలస్యంపై బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసిన ఈ పనులకు రైల్వే శాఖ నుండి స్ట్రక్చరల్ డ్రాయింగ్స్ 2025 మార్చి 27న మాత్రమే పూర్తయ్యాయని, ఆలస్యానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమారే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. పనుల ఆలస్యానికి కారణాలు పరిశీలించి, మీడియా ముందు వాస్తవాలను వెల్లడించిన నరేందర్ రెడ్డి, భూసేకరణ జరగకపోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. డివిజన్ల డిలిమిటేషన్, బిసి రిజర్వేషన్ల అంశాల్లో బిజెపి ముస్లింలకు తక్కువ వాటా కల్పించిందని, మూడు సంవత్సరాలుగా డ్రాయింగ్స్ పూర్తిచేయలేక పనులు నిలిచిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంపై నింద వేయడం అన్యాయమన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బిజెపి నాయకులు చిత్తశుద్ధితో సహకరించాలని ఆయన సూచించారు.

# పీఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా సంపత్ రావు

**హుస్నాబాద్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట మండలం జెడ్పిహెచ్ఎస్ కేశవాపూర్‌లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎమ్. సంపత్ రావు పీఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల పీఆర్ టియు అధ్యక్షుడు తిప్పర్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుగులోతు మల్లేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకానికి సహకారం అందించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం సంపత్ రావు ఈ పదవిలో కృషి చేస్తారని మండల పీఆర్ టియు బాధ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు.



# కరీంనగర్‌లో ఐవీఎఫ్ కేంద్రాలపై వైద్య శాఖ తనిఖీలు



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ నేతృత్వంలో స్పెషల్ డ్రైవ్ టీం ఐవీఎఫ్ కేంద్రాలను తనిఖీ చేసింది. తనిఖీలో అల్ట్రాసౌండ్ యంత్రాలు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డులు, ఫామ్ (ఎఫ్) పత్రాలు, వైద్య నిపుణుల సర్టిఫికెట్లు, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఆర్ట్ పరికరాలు పరిశీలించారు. లింగ ఎంపిక నిషేధ చట్టం, ఎంటీపీ చట్టం, ఆర్ట్ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తర్వాత బస్తీ దవాఖాన తీగలగుట్టపల్లిలో రక్తపోటు, షుగర్ రికార్డులు పరిశీలించి, ఫీవర్ సర్వే యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పిఓ ఎంహెచ్ఎన్, డాక్టర్ సనజవేరియా, కన్సల్టెంట్ లక్ష్మి, ఎన్జీవో పద్మపాని, పోలీస్ అధికారి విజయమణి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ పమేలా**



**కొత్తపల్లి, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చింతకుంటలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మౌలిక వసతులు, విద్యుత్ వైరింగ్, తలుపులు, ఫ్లోరింగ్, గ్రిల్స్ వంటి పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి అన్ని హంగులతో ఇండ్లను సిద్ధం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలెక్టర్ పరిశీలన చేపట్టారు. 660 ఇండ్ల నిర్మాణంలో పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. అధికారుల అలసత్వాన్ని తప్పించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

# సంఘాలు స్వయం ప్రతిపత్తిని సాధించాలి

**-డా. సుబ్బారాయుడు**



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ 18వ సర్వసభ్య సమావేశం గురువారం ఇందిరా గార్డెన్స్‌లో జరిగింది. 2019–2024 ఆడిట్ నివేదికలు, కొత్త జిల్లాల విభజన అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా. బి. సుబ్బారాయుడు మాట్లాడుతూ, "సంఘాలు స్వయం సమృద్ధిని సాధించి బలోపేతం కావాలి" అని సూచించారు. జిల్లా పశువైద్యాధికారి డా. సుధాకర్, "సొంత వ్యాపార అవకాశాలు ఏర్పాటుచేసుకుని లబ్ధి పొందాలి" అని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎన్. లింగారెడ్డి మాట్లాడుతూ, "సంఘాలు స్వతంత్రంగా నూతన కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి దిశగా సాగాలి. కొత్త జిల్లాల సంఘాల ఏర్పాటుకు అన్ని చర్యలు పూర్తయ్యాయి" అని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా అధికారులు, ఉప సంచాలకులు, అసిస్టెంట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల కల నెరవేరింది:





## -మంత్రి లక్ష్మణ్ కుమార్

**గొల్లపల్లి, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాం సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రజల్లో ఆనంద తరంగాలు నింపింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సమక్షంలో 1658 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు అందించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఆ తర్వాత 67 లక్షల విలువైన 67 కళ్యాణ లక్ష్మి చెక్కులు, 18.41 లక్షల విలువైన 65 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, మీసేవా కేంద్రాలు లేదా ప్రజాపాలన ద్వారా అవసరమైనవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి సూచించారు. సుదీర్ఘ విరామం అనంతరం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అదే రోజు మల్లన్నపేట్ గ్రామంలో మల్లన్నపేట్ నందిపల్లె మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సును మంత్రి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు మల్లన్నపేట్ గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి, మండల తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**బుగ్గారం, జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్లో గురువారం నాడు జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి 369 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారు పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న క్షణం ఈరోజుతో నెరవేరిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హుడికి కార్డులు మంజూరు చేయడంలో పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందన్నారు. మీసేవా కేంద్రాలు లేదా ప్రజాపాలన శిబిరాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రేషన్ కార్డుల్లో పేర్ల జోడింపు ప్రక్రియను వేగవంతం



చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా రూ. 21 లక్షల విలువైన 21 కళ్యాణ లక్ష్మీ చెక్కులను కూడా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు నిరంతరం అమలు చేస్తోందని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ మధుసూదన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీనివాస్ గౌడ్ సేవలు మరువలేనివి






## పదవీ విరమణ ఆత్మీయ సమావేశంలో టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహింపట్నం,జూలై 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇబ్రహింపట్నం డిపో లో ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నిర్వహించిన శ్రీనివాస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మర్రి నిరంజన్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ డిపోలలో పనిచేసి ఇబ్రహీంపట్నం డిపోలో తమ సర్వీస్ ని ముగించుకొన ఉద్యోగ విరమణ చేస్తున్న ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ మరియు ఈదులకంటి జంగయ్య గౌడ్ ను శాలువా,బొకేలతో ఘనంగా సన్మానించిన టీపీసీసీ




సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారులతో స్నేహపూర్వకంగా ఉండి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఆర్టీసీ ఉద్యోగస్తులు ఉద్యోగాన్ని తమ దైవ కార్యంగా భావిస్తూ ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తూ ఆరోగ్యపరంగా ఎన్ని సమస్యలు ఎదురవుతున్న నిరంతరం కష్టపడేవారు అన్నారు, ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ కార్మికులకు బాసటగా నిలిచారని వారికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించి ధైర్యాన్నిచ్చిన కార్మిక యూనియన్ లీడర్ గా ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన సర్వీస్ లో ఉన్నన్ని రోజులు ఇబ్రహింపట్నం డిపో అధ్యక్షులుగా కొనసాగడం గర్వించదగ్గ విషయం అన్నారు, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సరికొత్త జీవితంలో అడుగుపెడుతూ నిరంతరం ప్రజాసేవలో కార్మికులకు అండగా ఉండాలని వారికి దేవుడు శక్తిసామర్థ్యాలను అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నుండి కిన్నెర మల్లవ్వ సస్పెన్షన్



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన ఆరోపణల నేపథ్యంలో పద్మనగర్‌కు చెందిన కిన్నెర మల్లవ్వను సిపిఐ నుండి సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రకటించారు.బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి చాడ వెంకటరెడ్డి, మర్రి వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విచారణ కమిటీ నివేదిక ఆధారంగా సభ్యుల ఏకాభిప్రాయంతో సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.ఇప్పటి నుంచి మల్లవ్వను పార్టీ నాయకురాలిగా గుర్తించవద్దని కార్యకర్తలకు సూచించారు.

## చొప్పదండిలో మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ ఏర్పాట్ల పరిశీలన



**చొప్పదండి, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆగస్టు 2న చొప్పదండి ప్రభుత్వ హై స్కూల్ గ్రౌండ్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా నిర్వహించనున్న మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా నాయకులు గురువారం పరిశీలించారు.కార్యక్రమానికి ముందు గ్రౌండ్‌లో వేదిక, లాజిస్టిక్స్, సైకిళ్ల నిల్వ, పంపిణీ ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులకు అందించనున్న సైకిళ్లు సురక్షితంగా, సమర్థవంతంగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పదవీ విరమణ పొందిన అర్చకుడికి ఘన సన్మానం



**కరీంనగర్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ భగత్ నగర్ శివాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిశంకర పూజా స్టోర్‌ను గురువారం బీజేపీ నేత, మాజీ మేయర్ వై. సునీల్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మణికంఠ శర్మ, మాజీ కార్పొరేటర్లు తోట రాములు, ఆకుల నరసయ్య పాల్గొన్నారు.అదే రోజు హరి హర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో 20 ఏళ్ల అర్చక సేవల అనంతరం పదవీ విరమణ పొందిన జాలిగామ అశోక్ రావుని ఆలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. మాజీ మేయర్ సునీల్ రావు ఆయనకు రిటైర్మెంట్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో ఆలయ పాలకమండలి చైర్మన్ యాగర్ల అనిల్ కుమార్ గౌడ్, ఈవో కాంతరెడ్డి, అర్చకులు రాజేశ్వర శర్మ, చాణిక్య, మూర్తి శ్రీనివాస్, ధర్మకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ.. బోనాలతో తరలివచ్చిన మహిళలు



**మంచాల,జులై 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పోచమ్మ బోనాల పండుగను గురువారం ఆరుట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒక్క పొద్దులతో బోనాలను అందంగా అలంకరించి ఆలయాలకు తరలి వెళ్లారు. ఆరుట్ల గ్రామంలో జరిగిన పోచమ్మ బోనాల పండుగలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. డప్పు చప్పుళ్ళు, ఆటలతో పోచమ్మ, ఆలయాలకు బోనాల తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ హాజరై అమ్మ వార్లకు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులున్నారు.







# నాగర్‌కర్నూల్ మైనారిటీ స్కూల్‌లో గోల్‌మాల్

## విద్యార్థుల్ని కూలీలుగా మార్చిన ఉపాధ్యాయులు



**నాగర్‌కర్నూల్, జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ టీమ్స్ గురుకుల పాఠశాలలో నమ్మలేని సంఘటన వెలుగు చూసింది. విద్యాబోధనకే అంకితంగా ఉండాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులను కూలీలుగా మార్చి అక్రమాలకు పాల్పడడం విద్యావ్యవస్థ పట్ల ఎంతటి అవమానం చెబుతుందో చెప్పలేం. స్కూల్‌కు చెందిన పాత సామాగ్రి బెంచీలు, బెడ్లు మొదలైన వాటిని ఆటోలలో ఎక్కించేందుకు ఐదవ తరగతి, ఆరవ తరగతి చిన్నారులను కూలీలుగా వాడుతున్న దృశ్యం తల్లిదండ్రుల మనసులను కలచివేస్తోంది. స్కూల్ భవనం రెండు అంతస్తులు (జీం2) కలిగి ఉండటంతో పై అంతస్తులో ఉన్న వస్తువులను పిల్లలే మోయించి ఆటోలో పెట్టిస్తున్నారు. అంతటితో ఆగకుండా, సీసీ కెమెరాలను ఆ సమయంలో పనిచేయకుండా చేసి తమ దుశ్చర్యలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినట్లు స్థానికంగా చర్చలు సాగుతున్నాయి. ఈ ఘటనపై విద్యార్థుల వాపుతో తెలిసివచ్చిన విషయాల ప్రకారం, ఇదే ఇద్దరు ఉపాధ్యాయులు గతంలో కూడా పాఠశాలకు చెందిన బియ్యాన్ని ఇతరులకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, అదే స్కూల్‌లో పనిచేస్తున్న ఓ మహిళ పిల్లలకు సీట్లు ఇప్పించి, ప్రస్తుతం ఆమెను డబ్బులకు బలవంతం చేస్తున్నట్టుగా వివరాలు వెల్లడి అయ్యాయి.తమ పిల్లలు మంచి భవిష్యత్తు కోసం చదువుక్షోలన్న ఆశతో రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరుస్తే, అక్కడే వారిని శ్రమజీవులుగా మలచిన తీరుపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా ఈ వ్యవహారాన్ని పాఠశాల ప్రిన్సిపల్ గుర్తించినప్పటికీ ఇప్పటివరకు ఆ ఉపాధ్యాయులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బాధ్యత వహించాల్సిన జిల్లా విద్యాధికారులు "మాకు సమాచారం లేదు" అంటూ తప్పించుకోవడం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ఇటీవలే ఇదే స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటన చోటు చేసుకుని విద్యార్థుల ఆరోగ్యాన్ని బలితీసుకున్న విషయం మరువకముందే ఇప్పుడు ఈ అక్రమాలు వెలుగుచూస్తుండటమే కాకుండా, పాఠశాలలో విద్యా సదుపాయాలు కూడా తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు చదవడానికి నిరాకరించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విద్యార్థులపై ఏ చిన్న ప్రశ్నలు వచ్చినా వారిని బెదిరించడం, ఎదురు మాట చెప్పిన వారిపై దురుసుగా ప్రవర్తించడం, లేదా ఉద్యోగం నుంచి తొలగించేస్తామనే భయంతో భద్రతా కల్పన లేకుండా పాఠశాలను నడుపుతున్న తీరుపై విద్యాభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలో పని చేస్తున్న ఓ మహిళకు "మీ పిల్లల అడ్మిషన్‌కు పదివేల రూపాయలు ఇవ్వాలి, లేనిపక్షంలో క్యాన్సిల్ చేస్తాం" అంటూ డీఈవో, హాస్టల్ వార్డెన్ డబ్బులు డిమాండ్ చేసిన ఘటన ఈ వ్యవస్థలో మైనారిటీ విద్యా సంస్థల పరిపాలన ఎలా ఉందో చూపిస్తోంది. చదువు చెప్పడానికి వచ్చిన చిన్నారులే ఇప్పుడు స్కూల్‌కు వచ్చిన వస్తువులను మోయించేందుకు వాడపడుతున్నారంటే, అది ఇక విద్యా వ్యవస్థ కాకుండా దోపిడి వ్యవస్థగా మారిందనే చెప్పాలి. ఈ పరిస్థితులపై స్పందించిన తల్లిదండ్రులు, విద్యాసంఘాలు ఆ ఇద్దరు ఉపాధ్యాయులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ప్రభుత్వం, విద్యాశాఖ ఈ వ్యవహారంపై స్వతహాగా స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడం తప్ప మరో మార్గం లేదు. చిన్నారుల చదువు పేరిట నడుస్తున్న స్కూల్‌లో జరుగుతున్న అక్రమాలు బయటపడి, అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటేనే అబద్ధపు ఆధారాలపై పెరిగిన ఈ అవినీతి అడ్డుకట్ట పడుతుంది.

# ధర్మస్థల మిస్టరీపై ముమ్మరంగా దర్యాప్తు..

## తవ్వకాల్లో బయటపడ్డ ఎముకలు

**న్యూఢిల్లీ జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానాస్పద మరణాలపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. సిట్ చీఫ్ ప్రణబ్ మొహంతి డీఐజీ ఎంఎన్ అనుచేత్ ఆధ్వర్యంలో ధర్మస్థల మిస్టరీపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసు దర్యాప్తులో గురువారం కీలక ముందడుగు పడింది. పారిశుధ్య కార్మికుడు చూపించిన ఆరో స్థలం తవ్వకాలు జరుపగా ఎముకలు బయటపడ్డాయి. కర్ణాటక రాష్ట్రం శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో తానే స్వయంగా కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పుడు అక్కడ పనిచేసిన పారిశుధ్య కార్మికుడు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసి సంచలనం రేపాడు. పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఆ అనుమానాస్పద మరణాలపై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ చీఫ్‌గా ప్రణబ్ మొహంతిని నియమించింది. మొహంతి నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ముమ్మరంగా కేసు దర్యాప్తు చేస్తోంది. సిట్ బృందానికి పారిశుధ్య కార్మికుడు మొత్తం 14 ప్రదేశాలను చూపించాడు. ఆ 14 ప్రదేశాల్లో తవ్వకాల కోసం సిట్ 20 మంది కూలీలను నియమించుకుని తవ్వకాలు సాగిస్తోంది. గత సోమవారం నుంచి సిట్ దర్యాప్తు మొదలైంది. ఇప్పటికే ఐదు ప్రదేశాల్లో తవ్వకాలు పూర్తయ్యాయి. తొలి ప్రదేశంలో గత వారం తవ్వకాలు జరుపగా ఒక చీటి, ఒక



పర్సు లభ్యమయ్యాయి. వాటిని పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఆ తర్వాత నాలుగు ప్రదేశాల్లో తవ్వకాలు జరుపగా ఎలాంటి ఆనవాళ్లు లభ్యం కాలేదు. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికుడు చూపించిన ఆరో ప్రదేశంలో ఇవాళ సిట్ అధికారులు తవ్వకాలు జరిపించారు. ఈ తవ్వకాల్లో పెద్ద సంఖ్యలో ఎముకలు దొరికాయి. అనుమానాస్పద మరణాలకు సంబంధించి ఇప్పటివరకు సిట్ అధికారులకు దొరికిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. మరో ఎనిమిది ప్రదేశాల్లో కూడా సిట్ అధికారులు తవ్వకాలు జరపనున్నారు. మరిన్ని ఆధారాలు దొరికే అవకాశం ఉంది. తాను చూపించిన 14 ప్రదేశాలకుగాను 9 నుంచి 13 ప్రదేశాల్లో మానవ అవశేషాలు లభించే అవకాశం ఉందని పారిశుధ్య కార్మికుడు చెబుతున్నాడు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలివైపు ఉన్న ప్రాంతం నుంచి అధికారులు పరిశోధన ప్రారంభించారు. కాగా ధర్మస్థల దక్షిణ కన్నడ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి మానేసిన ఓ పారిశుధ్య కార్మికుడు.. సంచలన విషయాలు బయటపెట్టాడు. 1998 నుంచి 2014 మధ్య అక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని, వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు చెప్పాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారి మృతదేహాలని, వారు లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నాయని అతడు తెలిపాడు. అతడి మాటలు కర్ణాటక రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. కాగా 2014 డిసెంబర్‌లో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండటంతో తాము ఆనాడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయామని ఆ పారిశుధ్య కార్మికుడు తెలిపాడు. ఈ క్రమంలో మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు..? ఎవరి సాయంతో వాటిని తీసుకువెళ్లేవారు..? తదితర వివరాలను అధికారులు ఆ కార్మికుడి నుంచి అడిగి తెలుసుకుంటున్నారు.

# ఆగస్టు 4 నుంచి భారత్‌లో ఫిలిప్పైన్స్ అధ్యక్షుడి పర్యటన



**న్యూఢిల్లీ జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆగస్టు 4 నుంచి భారత్ లో పర్యటించనున్నారు. ఆగస్టు 4 నుంచి 8 వరకు పర్యటన కొనసాగనుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్‌కు వస్తున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మార్కోస్‌తోపాటు ఆయన సతీమణి మడామే లూయిస్ ఆరనేటా మార్కోస్ కూడా భారత్‌కు రానున్నారు. వారితోపాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి బృందం కూడా వారితోపాటు భారత్‌కు రానుంది. ఆగస్టు 8న బెంగళూరులో పర్యటించి ఫిలిప్పైన్స్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. కాగా మార్కోస్ ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు అయిన తర్వాత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా మార్కోస్ ఆగస్టు 5న ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యి పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో కూడా మార్కోస్ భేటీ కానున్నారు. కాగా భారత్, ఫిలిప్పైన్స్ మధ్య 1949 నవంబర్ నుంచి దౌత్య సంబంధాలు మొదలయ్యాయి. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర సహకార, వ్యవసాయ, ఆరోగ్య, ఫార్మా, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పర సంబంధాలు బలపడుతూ వస్తున్నాయి.

# వాతావరణ సమాచారం అందించనున్న 'నిసార్'

**మొదటిసారిగా నాసా-ఇస్రో సంయుక్తంగా రాకెట్ ప్రయోగం**
**ఈ ఏడాది ఆఖరు నాటికి గగనయాన్-1**
**ఇస్రో చైర్మన్ వి నారాయణన్**

**సూళ్లూరుపేట -జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నిసార్ ఉపగ్రహం పూర్తిగా వాతావరణ సమాచారం కోసం చేస్తున్న ప్రయోగం. 2,392 కిలోల బరువు కలిగిన ఈ ఉపగ్రహం ప్రతి 12 రోజులకు ఒకసారి భూమిని చుడుతూ పరిశీలించిన సమాచారాన్ని ఇస్రో కేంద్రానికి స్పష్టమైన త్రీడీ చిత్రాలను అందించనుంది. ప్రకృతి విపత్తులను ముందుగానే తెలియజేస్తుంది. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలు, సునామి వంటి విపత్కర ప్రమాదాల సమాచారాన్ని ముందుగానే అందిస్తుంది. మంచు పర్వతాల కదలికలు, కొండల చర్యలు, కదలకలను నిసార్



ఉపగ్రహం ద్వారా గుర్తించవచ్చు. ఇది నిఘా ఉపగ్రహంగా కూడా ఉపయోగపడుతుంది. ఈ ఉపగ్రహం ప్రయోగం విజయవంతమైన సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ ఇస్రో-నాసా బంధం బలపడి రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని, నిసార్ ఉపగ్రహంలోని సాంకేతిక పరికరాలను సంయుక్తంగా రూపొందించామని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని వాణిజ్య ప్రయోగాలు జరుగుతాయని, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడతామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగనయాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

**గ్యాలరీలో పదివేల మంది వీక్షకులు..**

గతంలో ఎప్పుడూ లేనివిధంగా శ్రీహరికోట గ్యాలరీలో దాదాపు పది వేల మంది విద్యార్థులు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. ప్రయోగం అనంతరం హర్షధ్వానాలతో శ్రీహరికోట మార్మోగింది. ప్రయోగం విజయవంతం కావడంతో నాసా శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# ఉగ్రవాదం ఎన్నడూ కాషాయం కాలేదు, కాదు, కాబోదు

### దేవేంద్ర ఫడ్నవీస్

**ముంబై జూలై 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఉగ్రవాదం గతంలో ఎన్నడూ కాషాయం రంగు పులుముకోలేదని, పులుముకోదని, భవిష్యత్తులో కూడా పులుముకోబోదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. మాలేగావ్ బ్లాస్ట్ కేసు లో ఏడుగురు నిందితులను ఇవాళ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంపై ఆయన స్పందించారు. మాలేగావ్ బ్లాస్ట్ కేసులో బీజేపీ మాజీ ఎంపీ ప్రగ్యా సింగ్ ఠాకూర్ సహా ఏడుగురు నిందితులను ఎన్ఐఏ స్పెషల్ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆ పేలుడు ఘటనతో వారికి సంబంధం ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు వ్యాఖ్యానించింది. కాగా 2008 సెప్టెంబర్ 29న ముంబైకి 200 కిలోమీటర్ల దూరంలోని మాలేగావ్‌లోని మసీదు దగ్గర టూవీలర్‌కు అమర్చిన బాంబు పేలి ఆరుగురు మృతిచెందారు. మరో 101 మంది గాయపడ్డారు. దాదాపు 17 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో తీర్పు వెలువడింది.